

# మనం

## నల్లగొండ


సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం ।1। జూలై ।2025। పేజీ : 6


## పాల సంఘం చైర్మన్ గా ముత్తమ్మ

**గుండాల, జూన్ 30(మనం న్యూస్):** మండలంలోని మాసం పెళ్లి పాల సంఘం చైర్మన్ గా గోపాల్ దాస్ ముత్తమ్మ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా ఎలిపెద్ది విజయ చిర్రా లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ముత్తమ్మ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.





2 లో

కొందరి స్వార్థంతో భ్రష్టు పట్టిస్తున్న వైద్య వృత్తి

సంపాదన ఎంత ముఖ్యమో పేషంట్ సంతోషం అంతే ముఖ్యం

డాక్టర్స్ డే... ప్రజా పండుగల మారాలి

వైద్యో నారాయణో హరి అనే అర్థం మసకబారొద్దు

వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని మనం ప్రత్యేక కథనం

- సూర్యాపేట, మనం ప్రతినిధి

# నమ్మకమే... వైద్యుడి జీవితం...!



4 లో

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు
- బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి
- అడిషనల్ ఎస్పి జి.రమేష్

- నల్లగొండ, మనం ప్రతినిధి

### ప్రజావాణి దరఖాస్తులను

## సత్వరమే పరిష్కరించాలి



4 లో

- భువనగిరి, మనం న్యూస్

# సామూహిక జన్మదిన వేడుకలు




**తిరుమలగిరి, జూన్ 30 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణ కేంద్రంలో పెన్షనర్స్ భవన్ లో గొట్టిపర్తి సుదర్శన్ రావు అధ్యక్షతన జూన్ నెలలో జన్మించిన పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ వృద్ధాప్యంలో పిల్లల ప్రేమాభిమానాలు, ఆత్మీయ స్పర్శ చాలా అవసరమని, ఒంటరితనం జయించడానికి వ్యాపకాలు కల్పించుకోవాలని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని జాగ్రత్త పడాలని కోరారు. సంఘం సామాజిక కార్యక్రమాలు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పెన్షన్స్ సవరణ చట్టం పెన్షనర్లను పాత, కొత్త పెన్షనర్లుగా విడదీస్తుందని పాత పెన్షనర్లకు పెన్షన్ పెంపు ప్రయోజనాలు కలగవని, ఇది డి ఎస్ నకారా కేసులో సుప్రీంకోర్టు తీర్పు విరుద్ధమని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డిఏలు మంజూరు చేయాలని, నగదురహిత హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అమలు చేయాలని కోరారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటమే శరణ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సారంగుల నర్సయ్య, బన్వరి నర్సయ్య, కేసిడి రామిరెడ్డి, గుండేటి రాములు, మెండె వెంకటయ్య, తెడ్డు సత్యనారాయణలను శాలువాలతో సన్మానించి గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి మందడి పద్మా రెడ్డి, పందిరి సత్యనారాయణ, సంకేపల్లి జయపాల్ రెడ్డి, కాకి వెంకట్ రెడ్డి, కందుకూరి కృష్ణమాచారి పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం చూపాలి

**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి అర్జీలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.




# పోచంపల్లి టై అండ్ డై ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్




**భూదాన్ పోచంపల్లి, జూన్ 30 (మనం న్యూస్):** టిపిఎస్ మహిళా విభాగం మరియు పోచంపల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారిచే మెగా హెల్త్ క్యాంప్ సోమవారం పోచంపల్లిలో నిర్వహించారు.ఈ సందర్భంగా మానవ శరీరంలోని అన్ని విభాగాలకు చెందినటువంటి స్పెషలిస్టుల చేత టెస్టులు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీత శ్రీరాములు శ్రేష్టి,గుంటక రూప,భారత లవ కుమార్, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,ఏబీపీఎస్ సెక్రటరీ ఇన్ జనరల్ జగన్నాథం,తెలంగాణ ప్రాంత పద్మశాలి జనరల్ సెక్రటరీ మాచర్ల రామచంద్రం, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ బర్రింకల మధుసూదన్,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్,అంకం మురళి,భోగ భానుమతి విష్ణు, పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మునుగోడు జూన్ 30(మనం న్యూస్):** మండల పరిధిలోని ఎలగల గూడెం గ్రామానికి చెందిన ఈదులకంటి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి 10000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, గ్రామశాఖ తరపున పదివేల రూపాయలు ఇచ్చారు,ఈ కార్యక్రమంలో. మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సురిగి రవి,వార్డు మెంబర్ సురిగి లింగస్వామి, దాం మహేష్ యాదవ్, ఈదులకంటి శంకరయ్య, తాందారు లింగస్వామి, డొంకల పరమేష్, ఈదులకంటి మారయ్య, ఈదులకంటి సైదులు, తదితరులు, పాల్గొన్నారు.



# నమ్మకమే... వైద్యుడి జీవితం...!

మొదటిపేజీ తరువాయి...

ప్రఖ్యాత వైద్యులు. వెస్ట్ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రిగా వ్యవహరించి తన జీవిత కాలమంతా ప్రజాసేవకు అంకితం చేసిన డాక్టర్ బిదాన్ చందర్ రాయ్ పుట్టినరోజు అయినటువంటి జులై 1 న భారతదేశంలో ఉన్న... ఎంబిబిఎస్. ఆ పై చదువులు చదివిన వైద్యులందరూ ఒక పండుగలాగా జరుపుకుంటారు.... ఈ డాక్టర్స్ డే సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ప్రజలకు నిర్విరామంగా సేవలందిస్తున్నప్రతి వైద్యుడికి వారికి సహకారం అందిస్తున్న ప్రతి వైద్య సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు.. వైద్య వృత్తిపై ప్రత్యేక కథనం.. 2000 సంవత్సరానికి ముందు సూర్యాపేట లో వైద్యం అందించడానికి కేవలం 15 డాక్టర్ల లోపే ఉండేవారు వీరందరూ రాత్రనక పగలనక ఎల్లవేళలా ఇంత మంది ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ వారికి చేతనైన వైద్య సేవలు అందిస్తూ సూర్యాపేట ప్రజలను కాపాడుకుంటూ వస్తున్నారు... ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి ఆ వైద్యులు ఎంత గొప్పగా సేవలు అందించారో అప్పుడున్న సమాజం కూడా వైద్యుల పట్ల అంతే ప్రేమతోటి అభిమానంతోటి ఉండటంవల్ల వైద్యుల పని సులువైంది... 2000 సంవత్సరం తర్వాత మెల్లమెల్లగా సూర్యాపేటలో వైద్యులు... పెరుగుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి ఆ సంఖ్య ఒక 80 కి చేరింది. నిజానికి ఈ సమయంలోనే వైద్యులకి పేషంట్లకి మధ్య అనుమానాలు.. వైద్యుల మీద దవఖానాల మీద దాడులు దాడులు పెరిగినాయి. నమ్మకంతో వైద్యుడు వద్దకు రావలసిన పేషంటు అనుమానంతో రావడం మొదలుపెట్టాడు.. ఈ పరిస్థితులు వల్ల అటు వైద్యులు ఇటు పేషంటు ఎంతో ఒత్తిడికి లోనై ఒక అనారోగ్యకరమైన వాతావరణం మొదలైంది. వైద్యం చేయించుకోవడంలో 90% ప్రజలు ప్రైవేట్ వైపై ఆసక్తిచూపటం వల్ల వారికి ఆర్థిక భారం ఎక్కువై.. అసంతృప్తిని కూడా వైద్యుల మీదే చూపించడం ఒక ఎత్తయింది.. 2014 సంవత్సరం తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం అనంతరం సూర్యాపేటకి ఒక ప్రభుత్వ వైద్య కళాశాల రావడంతో ప్రజలకు మళ్లీ 60 70% ప్రజలుప్రభుత్వ వైద్యం ఉచితంగా వైద్యం అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఆర్థిక భారం శాశ్వతంగా తగ్గింది. అని చెప్పడంలో సందేహం లేదు..ఈ సందర్భంగా రాత్రనకా పగలనకా ప్రభుత్వ వైద్య కళాశాలలో , ఆసుపత్రిలో వైద్య సేవ అందిస్తున్న ప్రతి వైద్య సిబ్బందికి సేవలు మరువలేనివి.. ఇక ఇప్పుడు సూర్యాపేటలో వైద్యుల సంఖ్య కూడా 200 దాకా పెరిగింది. అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు సూర్యాపేటలోనే.. అందుబాటులోకి వచ్చాయి.

## ఒక వైద్యుడు అంటే ఆరోగ్యాన్ని పరిరక్షించేవాడు......

ఆరోగ్యమంటే??.. 'మనిషి-శారీరకంగా, మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యము అంటారు'.పేరుకి మేమంతా వైద్యులైనప్పటికీ మేము నిజానికి ఒక మనిషి ఆరోగ్యంలో 25% అంటే కేవలం వచ్చిన రోగాలను సరి చేయటం తోటి ఈ వైద్యుల జీవితమంతా గడిచిపోతుంది.మిగతా 75 శాతం ఆరోగ్యంఆ మనిషి మీద ( పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఉల్లాసం, వ్యసనాలకు దూరంగా ఉండటం)ఆ మనిషి చుట్టూ ఉన్న సమాజం మీద ప్రజాస్వామ్యంలో మనని పాలించే ప్రభుత్వాల మీద(ఆదర్శ భావాలు, ఉన్నత విలువలు, అన్ని వర్గాలలో క్రమశిక్షణ, తాగునీరు, సాగునీరు, మిగిలిన అన్ని మౌలిక సదుపాయాలు, చేతినిండా పని, సహకరించుకోవటం,) అనే విషయాల మీద ఆధారపడి ఉంటాయి. ...ప్రతి పౌరుడు. మనస్ఫూర్తిగా నమ్మితేనే ఏ వైద్యుని వద్దైనా ట్రీట్మెంట్ కు వెళ్ళండి.. ఒక వైద్యుడు ఆరోగ్యపరంగా మీకు మంచి సలహాలు ఇచ్చే స్నేహితుడిలా భావించండి వైద్యుడి దగ్గరికి నమ్మకంతో వెళ్ళండి, మీకున్న భయాలు అనుమానాలు నిర్మొహమాటంగా వారితోటి చర్చించండి. ఆఖరిగా వారు చెప్పిన సలహాలు తూచా తప్పకుండా పాటించండి. నిజానికి నమ్మకం ధైర్యమే మీ ఆందోళన చాలావరకు తగ్గిస్తుంది. ఈ ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యం అందించాలని యజ్ఞంలో ఒక 50 సంవత్సరాలుగా ూడు తరాలుగా వైద్య సేవలు అందిస్తున్న సీనియర్ వైద్యునితో ప్రస్తుత పరిస్థితి పై అభిప్రాయం **మనం** తో.. పంచుకున్న దృశ్యం..

## వైద్యం డబ్బు సంపాదనే లక్ష్యంగా చూడొద్దు: సీనియర్ వైద్యులు డాక్టర్ రామయ్య



నాడు వైద్యుల సేవలు కేవలం ప్రజల నమ్మకం పైనే ఆధారపడి ఉండేవి రాను రాను నేటి సమాజంలో అలాంటి పరిస్థితులు కనుచూపుమేరకు కనిపించడం లేదని.. 50 సంవత్సరాల అనుభవం కలిగిన సీనియర్ వైద్యులు డాక్టర్ రామయ్య అభిప్రాయపడ్డారు.. డాక్టర్ బి సందర్భంగా మనం తో తన మనసులోని మాటను మాట్లాడారు.. వైద్య రంగంలో రోజురోజుకు చోటు చేసుకుంటున్న పరిణామాలు చూస్తే అద్భుతమైన సాంకేతిక పెరుగుదలకు ఆనందంగా అనిపిస్తున్న ఇంకోపక్క అర్థం కాని పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.. ప్రస్తుతం జరుగుతున్న ఇలాంటి పరిణామాలు 50 సంవత్సరాల వైద్యునిగా అనుభవాలు పంచుకుంటూ గతంలో ఎంబిబిఎస్ పట్టబద్రులు అక్కడ అక్కడ మాత్రమే ఉంటూ తమదైన అనుభవంతో వైద్య సహకారం అందించి నిత్యం ప్రజల్లో నమ్మకం పొందే వారిని కానీ రాను రాను కాలం ఎలా అయితే మారుతుందో కాలానికి తగ్గట్టుగా పుట్టుకొస్తున్న వైద్య పట్టభద్రులు కొందరు చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నా మరి కొందరు బ్రతకడం కోసం వైద్య వృత్తిని అభాసుపాలు చేస్తూ కోట్లు గడిస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఇటు ప్రజలకు అటు సమాజానికి ఈ పరిణామాలు తగినది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యో నారాయణో హరి అనే పదాన్ని మసక బారనివ్వకుండా వైద్యం అందించడం...ప్రతి ఒక్క వైద్యుని బాధ్యత అని డాక్టర్ రామయ్య గుర్తు చేశారు.

# ఆలేరు - వలిగొండ బస్సును పునః ప్రారంభించిన ఆర్టీసీ



**మోటకొండూర్, జూన్ 30 (మనం న్యూస్):** మోటకొండూరు మండలంలోని చాడ పరిసర గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ సోమవారం ఆర్టీసీ బస్సును ప్రారంభించడం జరిగింది. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న మోటకొండూరు మండల కేంద్రం మరియు ఆలేరు నియోజకవర్గనికి వెళ్ళుటకు ఇక్కడి ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవడం జరిగింది. ఈ సోమవారం ప్రారంభించిన బస్సు వల్ల వృద్ధులకు వికలాంగులకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది గనుక ఈ బస్సును ప్రారంభించడం జరిగింది. ఈ బస్సు రావడానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జిల్లా కలెక్టర్ మరియు మండల వివిధ పార్టీ నాయకులు మరియు యాదగిరిగుట్ట డిఎంఆర్ఎంకి చాడ రెవెన్యూ గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈరగాని శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాదిగ, బి ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ గంధ మల్ల లింగస్వామి, మండల కాంగ్రెస్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి , స్థానిక మాజీ సర్పంచులు ఆడెపు విజయస్వామి మల్లా ఎట్టమ్మ , ముత్తిరెడ్డిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ నూనె ముంతల సంతోష్, గంధమల నరసింహ, మల్ల సిద్ధులు, ఓర్సు యాదగిరి, గంధ మల్ల పాండు, సకినాల రవి, ఏకు సంజీవరెడ్డి, గాదగాని వెంకన్న, వేముల యాదగిరి, బండి వెంకన్న, గంగారబోయిన రమేష్, ఆలకుంట్ల శేఖర్, మంచాల సత్యనారాయణ, గజ్జెల్లి స్వామి, బచ్చే రాములు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివద్ధి కోసం కేంద్రం ప్రత్యేక పథకాలు



**పాలకీడు,జూన్ 30 (మనం న్యూస్ )** గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలతో లబ్ధి పొందాలని లైజనింగ్ అధికారి చందు నాయక్ కోరారు. గిరిజన సాధికారతకై భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఆవాస గ్రామం కల్మటి తండా, శూన్య పాడు, కొత్త తండా, చెరువు తండా లలో సోమవారం సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మూటకొండూర్ పాల సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి వంగపల్లి శ్రీనివాస్



**మోటకొండూర్, జూన్ 30 (మనం న్యూస్):** మోట కొండూరు టౌన్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా బొట్ల పరుశరాములు, కట్కూరి విజయ, బుగ్గ శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాడి రైతులకు అందుబాటులో ఉంటానని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా గుల్లపల్లి రాజ్ కుమార్



**యాదగిరిగుట్ట, జూన్ 30 (మనం న్యూస్):** పెద్ద కందుకూరు మదర్ డైరీ పాల సంఘం చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుల్లపల్లి రాజుకుమర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. డైరెక్టర్ గా అజ్మీర శ్రీను ఎన్నికైనారు. సోమవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్,పెద్ద కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సిసా రమేష్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణ గౌడ్,గ్రామ శాఖ యూత్ అధ్యక్షు రుద్ర బోయిన లింగస్వామి, గుల్లపల్లి వెంకటేష్,మచ్చ ముత్యాల గౌడ్, సీసా నరసింహులు, గుల్లపల్లి కృష్ణ, వట్టిపల్లి బాలరాజ్, జాగిలాపురం, వెంకటేష్, కేతావత్ఉపేందర్ నాయక్, జాగిలాపురం వీరస్వామి, గంపల ప్రకాష్, బాణాల అజయ్ కుమార్,గుల్లపల్లి శంకర్ గౌడ్, గుర్రం మహేందర్, గుల్లపల్లి నరేష్, గుల్లపల్లి శేఖర్, అజ్మీర నర్సింహులు, వేముల నవీను, వేముల ఉపేందరు, కందుల మల్లేష్, బూడిద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికొక ఉద్యోగం కల్పించాలని వినతి



**మిర్యాలగూడ, జూన్ 30 (మనం న్యూస్):** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటికొక ఉద్యోగం కల్పించాలని... దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లోనీ డిఏఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టే సమయంలో గ్రామంలోని ప్రతి ఇంటికి ఒక ఉద్యోగ అవకాశము కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హామీ మేరకు ప్రభుత్వం స్పందించి గ్రామంలోని ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చి... ఉపాధి అవకాశం కల్పించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. దీంతో పాటు పలువురు దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రామ్ గోపాల్ రెడ్డి, గోవిందరెడ్డి, వెంకట్ రెడ్డి, బాలు, మహేష్, నాగు నాయక్ తదితరులు ఉన్నారు.

# అండర్ 14 అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక

**నాగార్జునసాగర్, జూన్ 30 మనం న్యూస్:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ఈనెల 29వ తేదీన నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో పి వెంకట సాయి ఎస్కే నజీబ్ ఆర్ నిఖిలేష్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పిఈటి జై కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులు జేఎన్ వి స్టేడియం హనుమకొండలో జూలై నెల 6, 7 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, పి ఇ టి జై కిరణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**మునుగోడు, జూన్ 30(మనం న్యూస్):** మండల పరిధిలోని జక్కలవారిగూడెంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం రోజున మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో. చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మాజీ సర్పంచ్ జక్కలి శ్రీను, ఎంపీడీవో విజయభాస్కర్, హౌసింగ్ ఏఈ అనిల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల మహేష్, మాజీ ఉపసర్పంచ్ జక్కల నరసింహ,మల్లయ్య, అంజయ్య, యాదయ్య,నాగరాజు,గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కరాటే మాస్టర్ మృతి

**నాగార్జునసాగర్ జూన్ 30 మనం న్యూస్:** నాగార్జునసాగర్ శివం హోటల్ వద్ద ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో హాలియా కు చెందిన కరాటే మాస్టర్ రమేష్(50) మృతి చెందారు ఆయన అసిస్టెంట్ కు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారని, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై ముత్తయ్య తెలిపారు





# పేద విద్యార్థికి గండూరి కృపాకర్ చేయూత

**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కు చెందిన నిరుపేద విద్యార్థి ఎనగందుల ఉదయ్ సాయి కి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ చేయూత నందించారు. సూర్యాపేటలో 10వ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ చదివేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎనగందుల రవి కుమారుడు ఉదయ్ కిరణ్ కు సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి చేతులమీదుగా 10 వేల రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ సాయితోపాటు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**త్రిపురారం, జూన్ 30 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నందు నాగర్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలోని లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజు తో కలిసి మాజీ యం.పి.పి సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి స్వయంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి మనిషి కల ఆ కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,మాజీ పి.ఎ.సి.ఎస్ అనంత రెడ్డి ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను ,గ్రామ పార్టీ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి (డ్రిప్) ,మాజీ వార్డు మెంబర్ సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ సభ్యులు హుస్సేన్ ,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.బి రవి ,మండల కాంగ్రెస్ నాయకులు మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మార్కెట్ చైర్మన్ బహునూతల నరేందర్ ,నగిరి శ్రీను ,నాగయ్య ,కాంగ్రెస్ నాయకులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డిపో మేనేజర్ కు వినతి



**తుంగతుర్తి, జూన్ 30 (మనం న్యూస్ ):** తుంగతుర్తి నియోజకవర్గకేంద్రం నుంచి గతంలో గ్రామాలలో నడిచిన ఆర్టీసీ సేవలు పునరుద్ధరించాలని డిపో మేనేజర్ కు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా నాయకులతో కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి ఉదయం 5గంటలకు ఖమ్మం, 5:30 గంటలకు అన్నారం నుంచి హైదరాబాద్ కు, 8 గంటలకు హనుమకొండకు నడిచినటువంటి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ తుంగతుర్తికి బస్సు సౌకర్యాలు లేక ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు వైద్య సేవల అవసరం నిమిత్తం ఖమ్మం, హనుమకొండలకు నిత్యం ప్రయాణిస్తారని, గతంలో నడిపిన సర్వీసులను పునరుద్ధరించి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులు డిపోకు 79 వచ్చాయని, అందులో కొన్నిటిని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుంచి నడపాలని డిపో మేనేజర్ ను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తునికి లక్ష్మమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**తుంగతుర్తి, జూన్ 30,( మనం న్యూస్ ):** తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తునికి సాయిలు గౌడ్ సతీమణి తునికి లక్ష్మమ్మ (60) అనారోగ్యంతో ఆదివారం రాత్రి హైదరాబాద్ లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ సోమవారం వెంపటి గ్రామంలో లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, మట్టపల్లి శ్రీశైలం, దుర్గయ్య, యాదగిరి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ పాల సంఘం చైర్మన్ గా వీరబాబు



**చిలుకూరు, జూన్ 30 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కొత్త చిలుకూరు ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన చైర్మన్ గా ముక్క వీరబాబు ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో చైర్మన్ వీరబాబు తో పాటు డైరెక్టర్లుగా దొడ్డ రాంబాబు కొడారు నరసింహారావు, గండు లక్ష్మయ్య ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పశువైద్యాధికారి వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అలస్కాని జనార్ధన్, సురగాని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**నల్గొండ,జూన్ 30 ( మనం న్యూస్ ):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని గంగన్నపాలెం గ్రామ పంచాయతీ తాజామాజి సర్పంచ్ మర్రి యాదయ్య అన్నారు .సోమవారం గంగన్నపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు గ్రామపంచాయతి అవరణలో పంచాయితీ కార్యదర్శి గొంగటి రేణుక తో కలిసి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పత్రాల పంపిణీ చెసారు .ఈ సందర్భంగా మాజి సర్పంచ్ మర్రి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పించిన విధంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మాణం కల్పించాలనే లక్ష్యంతో రూపాయలు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల పథకంకు శ్రీకారం చుట్టిందని అన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకే నూతన పింఛన్



**చండూరు జూన్ 30 (మనం న్యూస్)** మూడు సంవత్సరాలుగా ఆసరా పింఛన్లు మంజూరుకు నోచుకోవడం లేదని, కేవలం వృద్ధాప్య పింఛన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు మాత్రమే ప్రభుత్వం నూతన వితంతు పింఛను మంజూరు చేస్తోందని మిగతా వారిని పక్కన పెడుతోందని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎందరో ముప్పై సంవత్సరాల లోపు యువతులు మూడేళ్లుగా వితంతు పింఛన్ మంజూరు కోసం ఎదురుచూస్తున్నారని పెండింగ్ పెట్టకుండా ప్రభుత్వం అర్హులైన పేదలకు ఆసరా పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పల్లెపాడు పాల సంఘం చైర్మన్ గా కాలే మల్లేష్



**ఆత్మకూర్(ఎం), జూన్ 30 (మనం న్యూస్):** ఆత్మకూర్ ఎం మండలంలో పల్లెపాడు పాల సొసైటీ చైర్మన్ గా కాలే మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్గా ఇందూరి గణేష్ ను పాలక సంఘం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఎగిరి యాదగిరి, పాలక సంఘం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంబాబు చికెన్ సెంటర్ లో డ్రా తీసిన అనుముల శ్రీనివాసరెడ్డి



**త్రిపురారం, జూన్ 30 (మనం న్యూస్):** త్రిపురారం మండల కేంద్రంలో కబడ్డీ రాంబాబు చికెన్ సెంటర్ వద్ద.ప్రతినెల ఒకటో తారీకు నుండి 30 తారీఖు వరకు తన వద్ద కొనుగోలు చేసిన వినియోగదారులకు డ్రా సిస్టం పెట్టడం జరిగింది.అందులో భాగంగ మొదటి నెల డ్రా తీయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి అనుముల శ్రీనివాస్ రెడ్డి,షేక్ సయ్యద్,నగిరి శ్రీనివాస్,నాగులు మీరా తదితరులు పాల్గొని డ్రా చేయడం జరిగింది.డ్రాలో వచ్చిన వారికి 5000 రూపాయలు బహుకరించడం జరిగింది.డ్రా పొందిన వ్యక్తి కర్ర చిరంజీవిమర్రిగూడ గ్రామస్తుడు.ప్రతి నెల ఈ విధమైన బంపర్ ఆఫర్ కొనసాగించబడుతుంది కాబట్టి వినియోగదారులు సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**చిలుకూరు,జూన్ 30(మనం న్యూస్):** చిలుకూరు మండలం ఆచార్యుల గూడెం గ్రామంలో సోమవారం. ఎమ్మార్పీఎస్, ఎం, ఎస్, పి, నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్, గ్రామ శాఖ అధ్యక్షులుగా బొడ్డుపల్లి ,సైదులు, ఎం, ఎస్, పి, గ్రామ శాఖ అధ్యక్షులుగా నెమ్మాది, లాజర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు, సూరిబాబు, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టరేట్ అవార్డు గ్రహీత మొలుగూరి నాగరాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, జులై ఏడో తారీఖున జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామాలలో దిమ్మెలు లేని చోట కొత్త దిమ్మెలను నిర్మించుకొని జెండాలు ఎగరవేసి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం, ఎస్, పి, మండల నాయకులు సిద్దెల, శ్రీనివాస్, మాదిగ, ఎం, జె,ఎఫ్, మండల ఉపాధ్యక్షులు మల్లెపంగు ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నల్గొండ, జూన్ 30( మనం ప్రతినిధి):** నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని అడిషనల్ ఎస్పీ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనలతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్-11సమావేశ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా మూడు సబ్ డివిజన్ పరిధిలో మూడు టీమ్ లుగా ఏర్పాటు చేసి ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 18 సం వత్సరాల లోపు తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు.నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరినారు.ఈ కార్యక్రమంలో చైల్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణయ్య, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ,అస్సిస్టెంట్ లేబర్ ఆపిసర్ కృష్ణవేణి, ఏ.హెచ్.టి.యు ఎస్.ఐ రంగా రెడ్డి,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# కోరటికల్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మణ్ గా కందటి దశరథరెడ్డి



**ఆత్మకూర్(ఎం), జూన్ 30 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండలం కొరటికల్ గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మణ్ గా కందటి దశరథరెడ్డిని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా చిన్నం యాదగిరి, పన్నాల ఎల్లారెడ్డి, కట్టెకోల చిన్న యాదయ్య, చామకూర వెంకటయ్య, చిన్నం ముత్యాలు, బస్వ శంకరయ్య, చుంచు చంద్రయ్య, రంగు వెంకటయ్య, లగ్గాల శంకరయ్య వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చేర్మణ్ చుంచు మల్లయ్య, శ్రీరాముల భవనాఋషి, బుడిగె వెంకటయ్య, చామకూర వెంకటయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ చిరబోయిన స్వామి యాదవ్, మామిడి నర్సిరెడ్డి, కోల నరేష్, చుంచు బాలరాజు, చుంచు నాగరాజు, రంగు మల్లయ్య, జోగు నర్సయ్య, చుంచు నర్సయ్య, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, కొమురెల్లి మల్లారెడ్డి, పాల సంఘం సంఘం సెక్రెటరీ గజ్జెల్లి వినయ్, మబ్బు సోమయ్య, లగ్గాల నరహరి, బెజ్జరబోయిన మురళి, రంగు వెంకటయ్య, చిన్నం లక్ష్మయ్య, ఎలిమినేటి యాదగిరి, సయ్యద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ



**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** సూర్యాపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు కక్కిరేణి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు దీంతో సోమవారం సాయంత్రం మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పట్టణంలోని నివాసానికి వెళ్లి అయన చిత్రపటానికి పూలమాలవేసి ఇవాళ అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బి ఆర్ఎస్ నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, గండూరి కృపాకర్, బూర బాల సైదులు, జీడి బిక్షం, దేశ గాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పరామర్శించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**భువనగిరి, జూన్ 30 (మనం న్యూస్):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 86 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 54, జిల్లా పంచాయతీ శాఖ 8, జిల్లా వ్యవసాయ శాఖ 4, ఈ ఈ ఇరిగేషన్ 3, జిల్లా సంక్షేమ శాఖ 3, హౌసింగ్ 2, కోపరేటివ్ 2, విద్యాశాఖ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్ 2, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఎస్సీ సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సఫా బైతుల్ మాల్ సేవలు ఎనలేనివి

- డాక్టర్ ఏ ఏ ఖాన్
- 536 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**నల్లగొండ,జూన్ 30 (మనం న్యూస్):** సఫా బైతుల్ మాల్ నల్గొండ స్టార్ ఫంక్షన్ హాల్లో నోట్ బుక్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.536 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా సఫా బైతుల్ మాల్ అఖిల భారత జాతీయ అధ్యక్షుడు మహ్మద్ ఘియాస్ అహ్మద్ రషాది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఏ ఏ ఖాన్ , అడ్వకేట్ మొహమ్మద్ మసీహుద్దీన్ బహుజన సమాజ్ పార్టీ నాయకులు, మొహమ్మద్ షరీఫుద్దీన్ నేషనల్ కూలర్స్. ముంతాజ్ ఖురేషీ. శ్రీ అబ్దుల్ హకీం. నిర్వాహకులు సయ్యద్ ఖాజా మహమిదుద్దీన్ జిల్లా. అధ్యక్షుడు మొహమ్మద్ షాహీర్, ఖాజా మొయినుద్దీన్ మోయిజ్, మొహమ్మద్ అబ్దుల్ హసీబ్, హఫీజ్ ఘని అహ్మద్ ఇతరులు పాల్గొన్నారు.అర్హులైన 536 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. మహ్మద్ నజ్ముద్దీన్ యాంకరింగ్ చేశారు. సఫా బైతుల్ మాల్ నల్గొండ నిర్వాహకులు ఇంత మంచి సంక్షేమ కార్యక్రమాలకు కృషి చేసినందుకు డా.ఎ.ఎ.ఖాన్, అడ్వకేట్ మసీహుద్దీన్ మహ్మద్ షరీఫుద్దీన్ అభినందించారు అభినందనలు తెలియజేశారు.

# వైద్యరంగంలో సూర్యాపేట ఎంతో పురోగతి



- పేట ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్

**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** దేశంలో వైద్యుల కృషి ఫలితంగానే స్మాల్ ఫాక్స్ పోలియో డయేరియా వంటి వ్యాధులు నిర్మూల చేయడం జరిగిందని, కరోనా సమయంలో దాదాపుగా 1500 మంది వైద్యులు దేశంలో మృత్యువాత పడినారని, యాభై లక్షల మంది ప్రజలు మరణించారని సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. జూలై 1వ తేదిన డాక్టర్ బిసి రాయ్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ డాక్టర్స్ డే సంధర్భంగా సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జాతీయ డాక్టర్ డే సందర్భంగా వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట నేడు వైద్యరంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఒకప్పుడు ఎక్స్ రె మాత్రమే ఉన్న సూర్యాపేట నేడు ఎంఆర్ఐ పరీక్షలు కూడా చేసే స్థాయికి ఎదిగిందని తెలిపారు. వైద్య రంగంలో ఘననీయమైన అభివృద్ధితో ఇవాళ హైదరాబాదులో బైపాస్ సర్జరీ చేసే స్థాయికి వచ్చామని, రేపు సూర్యాపేటలో కూడా వైద్యులు బైపాస్ సర్జరి చేయగల స్థాయికి చేరుకుంటామని స్పష్టం చేశారు. ఏ డాక్టర్ కూడ ప్రజల ప్రాణాలు తీయాలని అనుకోరని, కానీ కొన్ని అనుకోని పరిస్థితులలో పేషెంట్లు మృతి చెందడం జరుగుతుందని కాబట్టి పేషెంట్ల బంధువులు వైద్యులతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సూర్యాపేటలో 200 మంది వైద్యులు వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్నారని అనేక ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని ఆధునిక వైద్యం సూర్యాపేటలో అందుబాటులో వచ్చాయని వెల్లడించారు. కార్డియాలజీ ఆర్థోపెడిక్, ఎండోస్కోపి మరియు ఇతర సేవలు సూర్యాపేటలో అందుబాటులోకి వచ్చాయని ప్రజలకు మరింత సేవలు అందించడానికి ఐఎంఏ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ దాంగ్డె ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మరియు సంజీవ్ కుమార్ డాక్టర్లు పాల్గొన్నారు. సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఎన్నికైన సందర్భంగా పలువురు డాక్టర్లు అభినందనలు తెలిపారు.

# తిరుమలగిరిలో 50వేల మందితో సీఎం రేవంత్ రెడ్డి సభ



**తిరుమలగిరి, జూన్ 30 మనం న్యూస్ః** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మాలిపురం గ్రామంలో 50 వేల మందితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ జూలై 14న నిర్వహిస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చెప్పారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించే సభ స్థలాన్ని అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు కొత్తగా పొందిన వారికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. సన్న బియ్యం కూడా సూర్యాపేట జిల్లా నుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రారంభించారని ప్రజలు సన్నబియాన్నే అందరు తీసుకుని సంతోషంగా ఉన్నారని తెలిపారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు నుండి పక్కనే ఉన్న చెన్నూరు రిజర్వాయర్కు నీటిని తీసుకొచ్చి తిరుమలగిరి మండలంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందించడానికి నీటిపారుదల శాఖ మంత్రి మొత్తం కుమార్ రెడ్డి తో మాట్లాడానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు, డిఎస్పి ప్రసన్న కుమార్, తాసిల్దార్ హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, పేరాల వీరేష్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**భువనగిరి, జూన్ 30(మనం న్యూస్):** భువనగిరి జిల్లా కేంద్రంలోగల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డీఎంఈ నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగేంద్ర, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, చిన్నా నాయక్ లతో కలసి ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన జి. జి.హెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్ లో మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ సభ్యులు డి.యం.ఈ నరేందర్, మహేశ్వరం మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ నాగేంద్ర ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కులం కుశంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులదే



- **చందర్ నాయక్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**

**చందంపేట మండలం మనం న్యూస్ జూన్ 30ః** చందంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న కరంటోతు చందర్ నాయక్ లక్ష్మీ పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ ఒక భాగం అని అన్నారు. విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. చిన్న వయసు నుండి చదువుకొని ఉద్యోగం సంపాదించి 42 సంవత్సరాలు వయస్సు వరకు ఉద్యోగం చేసి అలసిపోయిన ఉద్యోగులకు విశ్రాంతి తీసుకునే సమయం ఇది అన్నారు. పదవి విరమణ పొందుతున్న చందర్ నాయక్ దంపతులు ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యములతో సుఖశాంతులతో మంచి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఉన్నత పాఠశాలలో సుదీర్ఘంగా పనిచేసిన చందర్ క్రమశిక్షణకు కట్టుబడి, సమయపాలన పాటించి, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేశారని ఈ సందర్భంగా అన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి విద్యను అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు అని అన్నారు.పిఆర్టియు సంఘంలో ఉపాధ్యాయులకు చేదోడు వాదోడుగా పని చేసిన వ్యక్తి చందర్ నాయక్ అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ దంపతులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పిఎసిఎస్ చైర్మన్లు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు,పిఆర్టియు నాయకులు,ఏన్ ఎస్ యు ఐ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాటూరి రాజుకి ఘనంగా పదవి విరమణ మహోత్సవం



**భువనగిరి, జూన్ 30 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నతపాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మాటూరి రాజు పదవి విరమణ మహోత్సవాన్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ మరియు విద్యాధికారి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, డా. ర్యాకల శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల శాశ్వత దాత డా. ర్యాకల శ్రీనివాస్ పాఠశాల చిన్నారులకు వారి సొంత నిధులతో నోట్ పుస్తకాలు, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్స్ మరియు కాంపస్ బాక్సులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రాజు తన బోధనను పాఠశాల విద్యార్థులకు అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని, వారి పదవీకాలంలో ఎంతో మంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పార్టీలకతీతంగా నాయకులు పలువురు పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం

**మఠంపల్లి ,జూన్ 30 (మనం న్యూస్) :** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటిరామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో పీటలపై దంపతులు గౌరిపెద్ది సుబ్రహ్మణ్య శర్మ దంపతులు, గౌరీ పెద్ది శరత్ కుమార్ శర్మ, గౌరిపెద్ది కళ్యాణ చక్రవర్తి వారలు పాల్గొన్నారు.

# చిట్యాల నూతన ఎస్ఐ గా మామిడి రవికుమార్



**చిట్యాల, జూన్ 30(మనం న్యూస్ ):** చిట్యాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా మామిడి రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్గొండ సిసిఎస్ విభాగంలో పనిచేసిన మామిడి రవి కుమార్ చిట్యాల పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవి కుమార్ మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ వినియోగించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని, మద్యం తాగి ప్రజలను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రతిక్షణం సామాన్లు అందుబాటులో ఉండి చట్ట పరిరక్షణ చేస్తానని ప్రజలు సహకరించి శాంతిభద్రతలు నెలకొల్పాలని తెలియజేశారు.

# మహిళపై అత్యాచారానికి పాల్పడ్డ ఆర్ఎంపీ



- **చికిత్స పొందుతూ మహిళ మృతి**

**నల్లగొండ, జూన్ 30 (మనం న్యూస్ )ః**గుర్రంపోడు మండలం జునూతుల గ్రామానికి చెందిన మంకెన జ్యోతి(భర్త శ్రీనివాస్ రెడ్డి) ఆదివారం సాయంత్రం మిర్యాలగూడ నుండి జునూతులకు అని బయలుదేరి మల్లేపల్లి లో బస్సు దిగగానే తన భర్తకి ఫోన్ చేసి నాకు జనూతులకు వెళ్లడానికి ఆలస్యమైనందున మన ఊరికి చెందిన ఆర్.ఎం.పి మహేష్ అనే వ్యక్తిని రమ్మన్నాను అని చెప్పింది. ఆ తర్వాత తన భర్త ఎన్నిసార్లు ఫోన్ చేసినా మొబైల్ స్విచ్ ఆఫ్ వచ్చింది.ఆ తర్వాత మహేష్ అనే వ్యక్తి జ్యోతికి చెప్పి బలానికి ఇంజక్షన్లు అని గడ్డి మందును ఇంజక్షన్ లో ఎక్కించి బలవంతంగా జ్యోతి రెండు చేతులకి గడ్డి మందును ఇంజక్షన్ ద్వారా ఎక్కించడం జరిగింది. తర్వాత నీళ్ళలో గడ్డి మందు కలిపి బలవంతంగా జ్యోతితో మహేష్ తాగించి అత్యాచారం చేశాడు. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా జ్యోతి మృతి చెందింది.భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫిర్యాదుదారునికి ఇద్దరు కుమారులు ప్రస్తుతం వీరి కుటుంబం మిర్యాలగూడలో నివాసం ఉంటున్నారని ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు.

# చిన్నకాపర్తి పాల సంఘం నూతన డైరెక్టర్‌ల ఎన్నిక



**చిట్యాల, జూన్ 30(మనం న్యూస్ ):** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం లో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం లో మధ్యంతరంగా పదవి కోల్పోయిన ఇద్దరు డైరెక్టర్ ల స్థానంలో నూతనంగా గుండెబోయిన చంద్రయ్య, దాసరి లింగయ్య పాలకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల పతిదారుల సహకార సంఘం చైర్మన్ దాసరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయడు ఆవుల సుందర్ యాదవ్ , మెట్టు వెంకటేశం యాదవ్, వలిగొండ సోమయ్య, మెట్టు నరసింహ, వలిగొండ సత్యనారాయణ, గంధం రాజు కుమార్, మిద్దె ఎల్లమ్మ, రుద్రారపు శంకరయ్య, ఆవుల పెద్దలు ,ఈరమళ్ళ లచ్చయ్య, బొమ్మగోని సత్తయ్య, పొలిమేర లింగయ్య ,ఆడపు యాదయ్య ,పొలిమేర పరమేష్, మెట్టు రమేష్ ,బూడిది ముత్తయ్య ,ముక్కామల యాదయ్య, టి శేఖర్, అనేపు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు..

# సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైంది



**సూర్యాపేట, జూన్ 30 (మనం ప్రతినిధి):** సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూర్యాపేట మాజీ అధ్యక్షులు డాక్టర్ కవిసాగర్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... ప్రజలకు కనిపించే దేవుడు ఒక వైద్యుడేనని అలాంటి వైద్య వృత్తిని కొందరు స్వార్థపరులు సంపాదిని పరమ వదిగా భావిస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతి తక్కువ కాలంలో కోట్లకు పడగెత్తాలని దురుద్దేశంతో వైద్యవృత్తిని పలుచన చేస్తు ఉన్నారని వెల్లడించారు.ఇటీవల జిల్లా కేంద్రంలో నకిలీ వైద్యశాలలు అర్హత లేని వైద్యులు చికిత్స చేయడం వంటి సంఘటనలు బయటపడటం ఆశ్చర్యానికి గురి చేసిందని పేర్కొన్నారు. ఇలాంటి వాటిపై జిల్లా వైద్యశాఖ కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. దీనిపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. నేడు డాక్టర్ డే పురస్కరించుకొని వైద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దొండపాడు విద్యుత్ లైన్ మాన్ పదవి విరమణ



**చింతలపాలెం, జూన్ 30( మనం న్యూస్ )ః** చింతలపాలెం మండలం దొండపాడు గ్రామం లో విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తూ ఈరోజు జక్కి నాగేశ్వరావు పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందిన వ్యక్తి కి గుడికి మల్కాపురం సబ్ స్టేషన్ లో మేళ్లచెరువు విద్యుత్ అధికారి వెంకటేశ్వర రెడ్డి, చింతలపాలెం సబ్ ఇంజనీర్ సాయిబాబా, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలం విద్యుత్ శాఖ సిబ్బంది, మేళ్లచెరువు మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో 28 వీధి లైట్లు



**చండూరు, జూన్ 30 (మనం న్యూస్):** గుండ్రపల్లి గ్రామానికి 28 వీధిలైట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిధులనుండి, చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి 28 వీధిలైట్లను సోమవారం చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు ఆధ్వర్యంలో, అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, ఇందిరమ్మ గృహ కమిటి సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు తీగల చంద్రశేఖర్,ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, తీగల కృష్ణయ్య గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# మిషన్ భగీరథ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన



**మిర్యాలగూడ, జూన్ 30 (మనం న్యూస్):** మిషన్ భగీరథ ప్లాంట్ లో ఔట్ సోర్సింగ్ విధానములో పనిచేస్తున్న ప్లాంట్ ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు బాండవత్ హాథిరామ్ కోరారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని అవంతిపురంలో గల మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద వేతనాలు ఇవ్వాలని కోరుతూ... సహా కార్మికులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 నెలలుగా తమకు ప్రభుత్వం ద్వారా వచ్చే వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. దీనివల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో పనిచేస్తున్న 9 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలు రోడ్డుపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా భగీరథ వాటర్ ను అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమపై చిన్నచూపు చూపుతూ వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి... తమకు వేతనాలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ వెంకటేష్, ఎర్ర సాయి తేజ, కల్లేపల్లి ప్రవీణ్, హలావత్ బిక్షం, తేజవత్ తార సింగ్, కుర్ర రంగా, నాగేశ్వరరావు, లచ్చు ఉన్నారు.

# మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**ఎంఈఓ బోయిని లింగయ్య**

**తుంగతుర్తి : జూన్ 30,( మన న్యూస్):** తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న సిఆర్టి పోస్టుల భర్తీకి గెస్ట్ సి ఆర్ టి లుగా బోధన చేయడానికి అర్హత గల మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి బోయిని లింగయ్య తెలిపారు. ఇంగ్లీష్ మరియు ఫిజిక్స్ సబ్జెక్టులలో బోధన చేయడానికి ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు అన్ని సర్టిఫికెట్లు జతపరిచి న దరఖాస్తులను బుధవారం సాయంత్రం ఐదు గంటల్లోగా కస్తూర్బా విద్యాలయ ఎస్ఓ కల్పనకు అందజేయాలని కోరారు

# వేములూరు ప్రాజెక్టు పై నిర్మించిన ఎన్ఎటిఎల్ పవర్ ప్లాంట్ లో పడి యువకుడు మృతి



**మఠంపల్లి ,జూన్ 30 (మనం న్యూస్) :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలోని వేములూరు ప్రాజెక్టుపై ఎన్ఎటిఎల్ పవర్ ప్లాంట్ ను నిర్మించారు. దీనిని గత కొంతకాలంగా ఎలాంటి సేఫ్టీ లేకుండా దూర ప్రాంతము ఎటువంటి అనుభవం లేని వారిని తీసుకొచ్చి పని చేయించే క్రమంలో సుమారు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో కొత్తగా ఐదు రోజుల క్రితమే ఉద్యోగంలోకి వచ్చిన షేక్ ఉస్మాన్ వయసు (30) సంవత్సరాలు ట్బన్లకు నీటిని వదిలే టన్నేళ్లను లేపాలని ప్లాంటుకు సంబంధించిన వారు చెప్పగా ఎలాంటి సేఫ్టీ లేకుండా నీటిలోకి దిగి కనిపించకుండా పోయాడు.వెంటనే గమనించిన ప్లాంట్ వారు సమాచారాన్ని పోలీసు వారికి మరియు అంబులెన్స్ వారికి అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై పి. బాబు పోలీస్ సిబ్బంది వారు మృతదేహాన్ని వెలికి తీసే చర్యలను చేపడుతున్నారు. యువకుడు నేరేడుచర్ల మండలం పీర్ల గూడెంనికి చెందిన యువకుడిగా గుర్తించారు. అతనికి భార్య (8) సంవత్సరాల కూతురు (10) సంవత్సరాలకు కుమారుడు ఉన్నాడని సమాచారం. సుమారు నాలుగు గంటల సమయం గడుస్తున్న మృతదేహం దొరకలేదు. సేఫ్టీ లేని కారణంగానే ఉస్మాన్ చనిపోయాడని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



**చందంపేట మండలం మనం న్యూస్ జూన్ 30:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కు దేవరకొండ ఎమ్మెల్యే గౌరవనీయులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాలతో తెల్దేవరపల్లి లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటికి అధికారులతో కలిసి భూమి పూజ చేసిన దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెల్దేవరపల్లి లో ఒక్క పేదోడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిల్వనీడలేని పేదోళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన విధంగా మాట తప్పకుండా అర్హులైన పేదవాళ్లకు ఇల్లు ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కకుండా ప్రజలు బుద్దిచెప్పడానికి సిద్ధమాయ్యారన్నారు. ఈ కార్యక్రమలో మాజీ యమ్ పి టి సి బొద్దికూర మహాలక్ష్మయ్య. మాజీ సర్పంచ్ సపావత్ పాప నాయక్. హౌసింగ్ ఏఈ సందీప్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొంపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సపావత్ లక్మా. బెల్లి వెంకన్న యాదవ్.కేతావత్ గ్యామి నాయక్. నున్సావత్ రాములు. మేకల వెంకటేష్, లింగంపల్లి అంజయ్య తదితరులు ఉన్నారు.

# అసంపూర్తిగా వదిలేసిన 240 డబుల్ బెడ్ రూమ్ ల పరిశీలన



- పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేస్తాం
- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జూన్ 30(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటి పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను పరిశీలించిననకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :-గడిచిన ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన 240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం, ఆనాడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చిట్యాల కేంద్రం లో ఈ ఇండ్లను కట్టిచ్చినం. పోయినఎమ్మెల్యే కు వీటిని లబ్ధిదారులకు పంపిణి చేయటం చేతకాలేదు అని,ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి.. అయన అనుమతి తో...లబ్దిదారులను ఎంపిక చేసి ప్యాచ్ వర్క్ కింద ఆ ఇంటికి ఎంత ఖర్చు వస్తాదో ఆ యాజమానికి ఇవ్వడం జరుగుతుంది అని, ఈ ఇండ్లకు రవాణా సదుపాయాలు, సబ్ రోడ్డు, కంపోండ్ వాల్ ని నిర్మాణం చేస్తాం అని, త్వరలో లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లలను పంపిణీ చేస్తాం. ఇవి కాకుండా సోంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేకంగా మంజూరు చేస్తాం.ఈ ప్రభుత్వం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందనీ చెప్పారు.పట్టణంలో ప్రతి పేదవారికి ఇండ్లలను అందిస్తాం ఎవ్వరు అధైర్య పడవొద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న ఆది మల్లయ్య, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ఎంపిటిసి ఎద్దుల పూరి కృష్ణ, బట్టు ఐలేష్, కనకదుర్గ ఆలయ చైర్మన్ ఆంజనేయులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వాణిజ్య పంట అయిన ఆయిల్ పామ్ ను సాగు చేయాలి

- అధిక దిగుబడి ఆయిల్ పామ్ ద్వారా వస్తుంది
- ఆయిల్ పాం పండించే రైతు మంచి ఆదాయాన్ని పొందే అవకాశం
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ- జూన్ 30 (మనం ప్రతినిధి ):** వరి కి ప్రత్యామ్నాయంగా, అధిక దిగుబడి ,ఆదాయాన్నిచ్చే సులభతరమైన, వాణిజ్య పంట ఆయిల్ పామ్ ను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దండేపల్లి గ్రామానికి చెందిన రైతు సంకినపల్లి వెంకటరెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో 12.5 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టగా, జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొదటి మొక్కను నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయిల్ పామ్ మొక్కను ఒకసారి నాటితే 4 వ సంవత్సరం నుండి నిర్విరామంగా 30 సంవత్సరాల వరకు సరాసరిన ఎకరానికి 10 నుండి 12 టన్నుల దిగుబడిని తీసుకోవచ్చని, అంతేకాక ఎకరానికి లక్ష ఇరవై వేల నుండి లక్ష యాభై వేల వరకు నికర ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ పంటకు జంతువుల నుండి దొంగల నుండి ఎటువంటి బెడద ఉండదని, ఆయిల్ పామ్ వేసిన రైతు ప్రతి నెల ఆదాయాన్ని తీసుకొనే సౌకర్యం ఉంటుందని చెప్పారు. ఇతర పంటలలో ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడలు ఎక్కువ అని, అదే ఆయిల్ ఫామ్ లో చీడ, పీడల గొడవ ఉండదని, ఈ మొక్కలు ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకొని నిలబడగలుగుతాయని అన్నారు. ప్రభుత్వం నుండి ఆయిల్ ఫామ్ పంట సాగుకు 100 % రాయితీతో మొక్కలు సరఫరా చేయడమే కాకుండా, మొక్కకు నీరు అందించే డ్రిప్ పరికరాలను రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. అంతేకాక మొదటి నాలుగు సంవత్సరాలకు మొక్కల యాజమాన్యానికి ఎకరానికి 4200 రూపాయల చొప్పున ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి మరియు నీటి వనరులు ఉన్న ప్రతీ రైతు సాంప్రదాయ వ్యవసాయ పంటల నుండి ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల వైపు రావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పిన్నపురెడ్డి అనంత రెడ్డి , పతంజలి ఫుడ్స్ జిల్లా జనరల్ మేనేజర్ యాదగిరి , ఉద్యాన అధికారులు, శ్వేత, రిషిత, నసీమా మరియు ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, మనోహర్, భారత్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు గ్రామ రైతు లు పాల్గొన్నారు.

